క్లుప్తంగా

మంత్రిని కలిసిన నాయకులు



మంత్రికి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

మద్దిరాల : నూతన సచివాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మద్దిరాల మండల నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, లీగల్ సెల్ నాయకుడు జిలకర్ర చంద్రమౌళి, జిల్లా నాయకులు తీగల సత్యగౌడ్ పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ



నిషాంత్

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన గోనె నిషాంత్ జేఈఈ మెయిన్స్‌లో ఎస్సీ కేటగిరిలో ఆలిండియా 62వ ర్యాంక్ సాధించాడు. పేద కుటుంబానికి చెందిన గోనె రవి – రేణుక దంపతుల కుమారుడు నిషాంత్ 10వ తరగతి వరకు సూర్యాపేట జయ స్కూల్‌లో చదివాడు. అనంతరం ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని నారాయణ కాలేజీలో చదువుతూ జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబర్చాడు. మండలానికి చెందిన పేద విద్యార్థికి జాతీయ ర్యాంక్ రావడంపై పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

అర్వపల్లిలో వర్షం

అర్వపల్లి : అర్వపల్లితోపాటు మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. భారీ శబ్దాలతో ఉరుములు, మెరుపులు వచ్చాయి. ఇప్పటికే గతంలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం రాగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పది రోజులుగా వర్షాలు పడుతుండటంతో పంటలు దెబ్బతిని అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

ఘనంగా బోనాల పండుగ



వర్ధమానుకోటలో పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కమిటీ సభ్యులు గుండు శ్రీను, గుండెపల్లి అంజయ్య, మానుక సైదులు, నక్క సోమనర్సయ్య, యాట ఉప్పలయ్య, సాయికి క్రిష్ణయ్య, బండారు సోమయ్య, శ్రీను, దాసరి పురుషోత్తం, వెలుగు సైదులు, యాదగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్



స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న ట్రాఫిక్ ఎస్‌ఐ

సూర్యాపేట : వాహనాల నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్‌ఐ రవీందర్ హెచ్చరించారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలో వాహనాల తనిఖీ చేపట్టి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వాహనదారులు వాహనాల నంబర్లు ట్యాంపరింగ్ చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

భానుపురి : పట్టణంలోని కోర్టు చౌరస్తాలో సుమన్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రానికి దాతల సహకారం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, సుమన్ యువసేన జిల్లా అధ్యక్షుడు గుండా వెంకన్న తెలిపారు. ఆదివారం వాసవి మాత జయంతి సందర్భంగా కోర్టు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద బొమ్మిడి మహేష్ సహకారంతో పులిహోర, మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సుమన్ యువసేన చలివేంద్రం నిర్వాహకులు గోపారపు రాజు, బొల్లం సురేష్, గుడిపాటి రమేష్, మిర్యాల సుధాకర్, చందా రాజశేఖర్ పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలు

అందని ఈ-పంచాయతీ సేవలు

- ఇంటర్‌నెట్ సౌకర్యం లేకపోవడంతో వృథాగా కంప్యూటర్లు
- ధ్రువపత్రాల కోసం మండల కేంద్రాలకు వెళ్తున్న ప్రజలు
- గ్రామాల్లోనే సేవలు అందించాలని అధికారులకు వేడుకోలు



గ్రామ పంచాయతీ కార్యాలయం

పెన్‌పహాడ్ : ఈ – పంచాయతీ కింద ఎంపికైన పల్లెల్లో వివిధ ధ్రువపత్రాలు పొందేందుకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఆపరేటర్లను నియమించిన అధికార యంత్రాంగం సకాలంలో పంచాయతీ కార్యాలయాలకు ఆన్‌లైన్ నెట్ సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తోంది. దీంతో చాలా చోట్ల పంచాయతీల్లో కంప్యూటర్లు మూలన పడుతున్నాయి. కొన్ని చోట్ల ఆన్‌లైన్ సౌకర్యం, ప్రింటర్లు, స్కానర్లు లేక పౌర సేవలకు విఘాతం కలుగుతోంది. వివిధ ధ్రువపత్రాలు కావాలంటే ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ –పంచాయతీ కింద ఎంపికైన మెజార్టీ గ్రామ పంచాయతీల్లో ఇదే దుస్థితి నెలకొంది. క్లస్టర్ పంచాయతీలకు ఆన్‌లైన్ సేవలు కల్పించే పనులను గతంలో బీఎస్ఎన్ఎల్ సంస్థకు అప్పగించారు. కొన్నిచోట్ల కేబుల్ ద్వారా కనెక్షన్ ఇచ్చి అర్ధంతరంగా నిలిపివేయడంతో మరో సంస్థకు బాధ్యతలు అప్పగించారు. కొన్నింటికి కనెక్షన్లు ఇవ్వగా మధ్యలో మిషన్ భగీరథ కోసం రోడ్లు తవ్వడంతో చాలా చోట్ల కేబుళ్లు తెగిపోయాయి. ప్రస్తుతం టీ–ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించే పనులు కొనసాగుతున్నా కొన్ని అవాంతరాలతో గ్రామ పంచాయతీలకు నెట్ సౌకర్యం అందడంలేదు. దీంతో ప్రజలు ధ్రువపత్రాల కోసం పంచాయతీలో మ్యాన్‌వల్‌గా దరఖాస్తులు తీసుకొని మీ సేవా, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

నమోదు కోసం...

పంచాయతీల్లో జనన, మరణ ధ్రువపత్రాలు, వసూలు చేసిన ఆస్తిపన్నుల రసీదులు, అభివృద్ధి పనులకు వెచ్చించిన నిధుల వ్యయం వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంది. కానీ ఆన్‌లైన్ సదుపాయం లేక కార్యదర్శులే ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి అప్‌లోడ్ చేస్తున్నారు.

అటకెక్కిన ఈ-పంచాయతీ పాలన..

మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉండగా 17 పంచాయతీలకు ప్రభుత్వం కంప్యూటర్లు కేటాయించింది. ఈ – పంచాయతీ కింద కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానింగ్, ఇంటర్‌నెట్ సేవలు కల్పించే పనిలో అధికార యంత్రాంగం ప్రయత్నిస్తున్నా ప్రజలకు పౌర సేవలు అందడం లేదు. గతంలో వేసిన కేబుళ్లు తెగిపోవడం, తదితర కారణాలతో పౌర సేవలకు ఆటంకం కలుగుతోంది. దీంతో ప్రజలు ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది.

ఇబ్బందులు లేకుండా చూస్తాం



పౌర సేవల ధ్రువపత్రాలను ఆపరేటర్లు స్థానికంగా అప్‌లోడ్ చేయాలి. కొన్ని చోట్ల కంప్యూటర్లు నిరుపయోగంగా ఉండటం వాస్తవమే. త్వరలోనే ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. ప్రజలకు అన్ని రకాల ధ్రువపత్రాలు పంచాయతీలోనే జారీ చేస్తాం.

– నరేష్, ఎంపీఓ

సూర్యక్షేత్రంలో మహాసౌరహోమం



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం మహాసౌరహోమాన్ని కనుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, గణపురం నరేష్, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాల శర్మ, శ్రీనివాసశర్మ, భక్తులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కరించాలి



రైతులతో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

సూర్యాపేట రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట మండలంలోని తాళ్లఖమ్మంపహాడ్, పిల్లలమర్రి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు అయినప్పటికీ పది రోజుల వరకు ధాన్యాన్ని తరలించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడుస్తోందని, ఆ భారం రైతుల మీద వేయడం సబబు కాదని అన్నారు. నష్టాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గట్టు శ్రీనివాస్, సాదక్, నాగరాజు, ఆనంద్, షఫీఉల్లా, స్వామి నాయుడు, ఉప సర్పంచ్ సైదులు, మిర్యాల లింగారెడ్డి, ఉపేందర్, జానకిరాములు, సైదిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న అశోక్‌కుమార్

దురాజ్‌పల్లి : ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో సోమవారం నిర్వహించే మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ప్రాంతీయ గౌరవ అధ్యక్షుడు చామల అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు, సంఘం సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం మేడే వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు పోలెబోయిన లింగయ్య కోరారు. జాజిరెడ్డిగూడెంలో ఆదివారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే వేడుకల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు పీఎఫ్, ఈఎస్‌ఐలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలెబోయిన మధూకర్, వల్లాల కోటి, నోముల సైదులు, చెనగాని యాగానందం, సైదుల నర్సయ్య, దాసరి నర్సయ్య, మధుసూదన్, రాములు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల వ్యాప్తంగా సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో జరిగే మేడే వేడుకలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ కోరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మేడే వేడుకలపై పార్టీ అనుబంధ సంఘాలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వేడుకలను జరపాలన్నారు.

పెన్‌పహాడ్ : మేడే వారోత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు. ఆదివారం దోసపహాడ్ గ్రామంలో మేడే ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మేడే సందర్భంగా వారం రోజుల పాటు ఆట, పాట, కవి సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజా వెంకటేశ్వర్లు, కొండేటి రాములు, సోమయ్య, అంజయ్య, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : దోసపహాడ్‌లో మేడే ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో మేడే పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

భవన నిర్మాణానికి శంకుస్థాపన

తిరుమలగిరి : మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జి.సుదర్శన్‌రావు, జిల్లా అధ్యక్షుడు నా గిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, జిల్లా కోశాధికారి ఎస్‌కే.హమీద్‌ఖాన్, కె.రవీందర్‌రెడ్డి, ఎం.పద్మారెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, నర్సయ్య, సత్యనారాయణ, విఠల్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వేదిక 'మన్ కీ బాత్'



మన్ కీ బాత్‌ను వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

దురాజ్‌పల్లి : దేశంలోని ప్రజల భావోద్వేగాలను తెలుసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రారంభించారని, మన్ కీ బాత్ సామాన్యుల సమస్యల పరిష్కారానికి వేదికైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ ఏర్పాటు చేసిన మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ ప్రసార కార్యక్రమాన్ని ఆయన ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేందర్, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కని మన్మథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పలస మల్సూర్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బూర శకుంతల, జిల్లా నాయకులు బూర మల్సూర్ గౌడ్, మీర్ అక్బర్, ఆరూరి శివ, దాసరి వెంకన్న యాదవ్, కొప్పుల క్రాంతి రెడ్డి, జల్లి గణేష్, చెరుకుపల్లి సంజీవ, షేక్ సలీం పాషా పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

తుంగతుర్తి : మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 3వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడారు. తమను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారిని జేపీఎస్‌లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు నోముల జగదీశ్, వెంకటలక్ష్మి, కృష్ణ, నజీర్, భీమారెడ్డి, శ్రీధర్, నవీన్, దత్తు, శ్వేత, శ్రీకాంత్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

దళిత బంధులో అవినీతిపై విచారణ జరపాలి



తిరుమలగిరిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



భానుపురి : ధర్నా చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : దళిత బంధు పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను బహిర్గతం చేయాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కడెం లింగయ్య, అబ్బాస్, కందుకూరి శ్రీనివాస్, ప్రశాంత్, మోషా, వంశీ, రోహిత్, నరేష్, రామచంద్రు, రాకేష్, అనుదీప్, వెంకట్, సోమన్న, రంజిత్ పాల్గొన్నారు.

హైకోర్టు సుమోటోగా స్వీకరించాలి

భానుపురి : దళితబంధు పథకంలో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడినట్లు తన వద్ద చిట్టా ఉందని సీఎం కేసీఆర్ స్వయంగా చేసిన వ్యాఖ్యలను హైకోర్టు సుమోటోగా స్వీకరించి దర్యాప్తునకు ఆదేశించాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్నమాదిగ కోరారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు ఎర్ర వీరస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు, మారేపల్లి సావిత్ర, పిడమర్తి నాగేశ్వరి, బొడ్డు విజయ్ కుమార్, గార కనకయ్య, పుట్టల మల్లేష్, దాసరి వెంకన్న, మామిడి కరుణాకర్, చింతా వినయ్‌బాబు, నవీలె బద్రీ, పనికర గణేష్, మిర్యాల చిన్ని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో మహిళలే అధికం

- పురుషుల కంటే ఎక్కువ సంఖ్యలో ఉపాధి పనులకు వెళ్తున్న మహిళలు



కాసర్లపహాడ్‌లో ఉపాధి పనులు చేస్తున్న మహిళా కూలీలు

అర్వపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడం, వలసలను నివారించడం కోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వహిస్తోంది. ఈ పథకం గ్రామాల్లో ప్రతి ఒక్కరికి పని కల్పిస్తూ ఉపాధి చూపుతుంది. కాగా గ్రామాల్లో ఎక్కువగా నిరుపేద మహిళలకు ఈ పథకం వరంగా మారింది. ఈ పథకంలో పురుషులకన్నా ఎక్కువగా మహిళలే పనిచేస్తున్నారు. ఉపాధి హామీలో హరితహారం మొక్కల సంరక్షణ, చెరువుల పూడిక తీత పనులు, రైతుల భూముల అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, మట్టి రహదారుల నిర్మాణం, వరద కాలువల తవ్వకాల పనులు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిలో మండల వ్యాప్తంగా మహిళలే అధిక సంఖ్యలో పాల్గొంటున్నట్లు ఉపాధిహామీ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. మహిళలు ఎక్కువగా ఏడాదిలో 100కు 100 రోజులు పనికి వెళ్తున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో ఇలా..

జాజిరెడ్డిగూడెం మండలంలో 9,271 ఉపాధిహామీ జాబ్‌కార్డులు ఉన్నాయి. ఇందులో 10,282మంది పురుషులు కాగా 10,221 మంది మహిళలు జాబ్ కార్డులలో నమోదై ఉన్నారు. ఇందులో 5,684 మంది మహిళలు, 4,898మంది పురుషులు పనులకు వెళ్తున్నారు. ప్రస్తుతం ఈవేసవి నందు మండల వ్యాప్తంగా 722మంది మహిళలు ప్రతిరోజు ఉపాధి పనులకు వెళ్తుండగా 618మంది మాత్రమే పురుషులు ఉపాధి పనులకు పోతున్నారు. దీంతో గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పథకం పనుల్లో మహిళలే ఎక్కువగా కనిపిస్తున్నారు. అనువైన పనులు, పని వేళలు, తొందరగా కూలి డబ్బులు అందుతుండటంతో ఎక్కువగా మహిళలు ఈ పనులపై మొగ్గు చూపుతున్నారు.

మొత్తం పని దినాలు పూర్తి చేస్తా



మా గ్రామంలో జరిగే ఉపాధి పనులకు ప్రతిరోజు వెళ్తాను. ఇతర పనులకన్నా ఉపాధి పనులే మహిళలకు అనువుగా ఉంటాయి. 100 పని దినాలకు 100 పూర్తి చేస్తాను.

– మంచాల మల్లికాంబ, కాసర్లపహాడ్

పురుషుల కంటే అధికం



జాజిరెడ్డిగూడెం మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు పురుషులకన్నా మహిళలే అధికంగా హాజరవుతున్నారు. మహిళలు సులువుగా చేసే పనులు జరిపిస్తున్నాం. ఎక్కువ మంది మహిళలు 100రోజుల పనిదినాలు పూర్తి చేస్తున్నారు.

– చిలక ఉపేందర్, ఏపీఓ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూజలు చేస్తున్న స్వర్ణకారుల సంఘం సభ్యులు

భానుపురి : సమస్త మానవాళికి ఆదర్శప్రాయుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు పరిపూర్ణాచారి అన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి అయిన వైశాఖ శుద్ధ దశమి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని స్వర్ణకారుల కార్యాలయ ఆవరణంలో ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణాచారి మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఇదే రోజున బ్రహ్మంగారిమఠంలో ఆరాధన మహోత్సవం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సూర్యాపేటలో గత 16 సంవత్సరాల నుంచి ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అన్ని మతాలను సమాన దృష్టితో చూసేవారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు నారాయణదాసు, నరసింహ చారి, కోశాధికారి గుంటూరు శంకర్, ఉపాధ్యక్షుడు అమరవాది దామోదర చారి, భక్తులు బ్రహ్మచారి, సీతారాములు, భిక్షమాచారి, సుధాకర్, వెంకటాచారి, నారాయణ దాసు, జానీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సోడమ్మ జాతర ప్రారంభం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కోడూరు గ్రామంలో ఆదివారం సోడమ్మ జాతర ప్రారంభమైంది. రెండేళ్లకోసారి గ్రామంలో ఈ జాతరను యాదవులు ఘనంగా నిర్వహిస్తారు. వేడుకల్లో భాగంగా తొలిరోజు ఆదివారం గ్రామస్తులు అమ్మవారికి జలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లపు సోమయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ గుయ్యని బాబు, పేర్ల బుచ్చయ్య, మల్లయ్య, వల్లపు వెంకన్న, సంగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక..

కోడూరు గ్రామంలో జరిగే సోడమ్మ దేవత జాతరకు సోమవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరుకానున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిరుమలగిరిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు



నూతనకల్‌లో..

తిరుమలగిరి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993–94 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు సంకెపల్లి రాంరెడ్డి, కృష్ణమూర్తి, అంజయ్య, దేవదాస్, పూర్వవిద్యార్థులు కృష్ణారెడ్డి, రామకృష్ణ, వెంకన్న, కరుణాకర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–88 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, భూరెడ్డి సంజీవరెడ్డి, భయ్యా రవీందర్, నకిరేకంటి వెంకన్న, ఉస్మాన్, డీకొండ వీరన్న, కొత్తపల్లి సుదర్శన్‌రెడ్డి, యుగేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1996–1997 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మండల కేంద్రంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నల్లు ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు మల్సూరలీ, రత్నయ్య, సోమయ్య, ఇంతియాజ్‌ఖాతూన్, పుల్లయ్య, భద్రయ్య, క్రిష్టారెడ్డి, పూర్వవిద్యార్థులు నాగరాజు, ఉపేందర్, శ్రీనివాస్, యాకమ్మ, రాజేశ్వరి, రజిత, ఉమ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఇస్తాళపురం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 1985–91 బ్యాచ్ 7వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు మర్రు బాబురావు, అప్పారావు, రామనాథం, నారాయణ, పూర్వవిద్యార్థులు సురేష్ రెడ్డి, మధూకర్, రాములు, చంద్రశేఖర్, భవాని, సరిత, మంజు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, పూర్వవిద్యార్థి దావుల వీరప్రసాద్‌యాదవ్, బైరబోయిన రామలింగయ్య, మడ్డి రేఖ, బండి మధుసూదన్‌రెడ్డి, పెసర నర్సిరెడ్డి, వంశీ, సుధీర్, ఇందిర, మమత, కవిత, పరమేష్, వీరాచారి, రమేష్, మధు, వీరయ్య, గురువులు దబ్బేటి యాదగిరి, ఆర్.లక్ష్మాజి, డి.నాగరాజు, రమేష్, సతీష్‌రెడ్డి, భాషామియా, ముత్తయ్య, హరిప్రసాద్, రాంప్రసాద్, అంజయ్య పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎస్) : ఇస్తాళపురంలో..



అర్వపల్లిలో ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు



మద్దిరాలలో..